క్లుప్తంగా

రైతు బంధుకు దరఖాస్తు చేసుకోవాలి

కొండమల్లేపల్లి : నూతనంగా పట్టాదారు పాసుపుస్తకం పొందిన రైతులు రైతు బంధు కోసం దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డ్, బ్యాంక్ అకౌంట్ తీసు కెళ్లి మీ సేవాలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

నేడు నీటి సరఫరాలో అంతరాయం

పెదఅడిశర్లపల్లి : మండలంలోని కోదండా పురం వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లో విద్యుత్ ట్రాన్స్‌పార్మర్ మరమ్మతులకు గురికావడం తో పెదఅడిశర్లపల్లి మండలంలోని అన్ని గ్రామాలకు నేడు నీటి సరఫరా నిలిపివేస్తు న్నట్లు మిషన్ భగీరథ ఏఈ అజిత్‌కుమార్ శుక్రవారం తెలిపారు. మరమ్మతుల అనం తరం యథావిధిగా నీటి సరఫరా కొనసాగు తుందని పేర్కొన్నారు. ప్రజలు సహకరిం చాలని కోరారు.

నేడు ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన

వేములపల్లి : మండలంలోని అన్నపరెడ్డిగూ డెం గ్రామంలోగల స్వయంభూ ఆంజనేయ స్వామి ఆలయంలో నేడు ధ్వజస్తంభ, నవ గ్రహ, బొడ్రాయి, ముత్యాలమ్మ తదితర దేవ తామూర్తుల విగ్రహాలను ప్రతిష్ఠించను న్నారు. శుక్రవారం వేదపండితులు పుల్లభట్ల శివరామశర్మ, సాగి నరసింహమూర్తిల ఆధ్వ ర్యంలో బొడ్రాయి, గ్రామ దేవతలు, నవగ్రహ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఊరే గించారు. నేడు నిర్వహించే ధ్వజస్తంభ, దేవ తామూర్తుల విగ్రహాల ప్రతిష్ఠాపనకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని, ఎన్‌టీఆర్ ఫౌం డేషన్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వ హించనున్నట్లు ఆంజనేయ భక్తులు తెలిపారు.

దళిత బంధు పంపిణీలో మాలలకు తీవ్ర అన్యాయం

మిర్యాలగూడ అర్బన్ : దళిత బంధు మొదటి విడత పంపిణీలో మాలలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఉస్మానియా యూనివర్సిటీ ఆల్ మాల స్టూడెంట్ అసోసియేషన్ (ఏఎంఎస్‌ఏ) అధ్యక్షుడు నామ సైదులు అన్నారు. శుక్ర వారం పట్టణ కేంద్రంలో నిర్వహించిన సమా వేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ఏర్పాటైన తరు వాత భూ పంపిణీలో కానీ, ఎస్సీ కార్పొరేషన్ లబ్ధిదారుల్లో, దళిత బంధులోగాని, మాల వర్గానికి 20శాతం మాత్రమే అందిందన న్నారు. జూలైలో ప్రారంభమయ్యే రెండో విడత దళిత బంధులో నైనా మాదిగ, మాల కులాలకు సమాన పంపిణీ జరిగేలా చూడా లని కోరారు.

అసైన్డ్ భూములపై విక్రయ హక్కులు కల్పించాలి

గుర్రంపోడు : అసైన్డ్ భూములపై లబ్ధిదారు లకు విక్రయ హక్కులు కల్పించాలని లం బాడా హక్కుల పోరాట సమితి నాయకుడు వడిత్య నాగరాజు నాయక్ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం గుర్రంపోడులో విలేక రుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసైన్డ్ భూములపై చట్ట సవరణ చేయాలని, భూమిని అమ్మి తమ ఆడపిల్లల అవసరాలు తీర్చేందుకు నిరుపేద తల్లిదండ్రులకు అవ కాశం కల్పించాలన్నారు.

దళితులను విస్మరించిన ఎమ్మెల్యే

మిర్యాలగూడ అర్బన్ : రెడ్డి సామాజిక వర్గా నికి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని కట్టబెట్టి న ఎమ్మెల్యే దళితులను విస్మరించారని మాజీ ఎంపీపీ ఒగ్గు జానయ్య అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండ లం పరిధిలో భూమి లేని వ్యక్తికి వైస్ చైర్మన్ పదవి ఎలా ఇస్తారని ప్రశ్నించారు. చైర్మన్ గా దళితుడిని నియమిస్తే తాము దళితుల పక్కన కూర్చోవాలా అని ప్రశ్నించారని ఆరోపిం చారు. అత్యధిక శాతం ఉన్న దళితులను విస్మ రించిన వారు తగిన మూల్యం చెల్లించక తప్ప దని హెచ్చరించారు.

సుపరిపాలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

అడవిదేవులపల్లి : దశాబ్ది ఉత్సవాల్లో భాగం గా ఈ నెల 10న నిర్వహించే సుపరిపాలన దినోత్సవ వేడుకలను విజయవంతం చేయా లని ఎంపీడీఓ మహ్మద్ షరీఫ్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లా డుతూ సుపరిపాలన దినోత్సవ వేడుకలను అన్ని గ్రామ పంచాయతీల్లో ఘనంగా నిర్వ హించాల న్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగ, ఉపాధ్యా యులతో పాటు అన్ని వర్గాల వారు భాగస్వా ములు కావాలని కోరారు.

ఎస్‌ఐ సైదయ్యకు నివాళి

మిర్యాలగూడ : నక్సలైట్ల మందుపాతరకు బలైన దామరచర్ల మండల కేంద్రానికి చెం దిన సైదయ్య విగ్రహానికి బీజేపీ నాయకులు శుక్రవారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. 2001 జూన్ 9న పూర్వపు రంగారెడ్డి జిల్లా మంచాల మండల ఎస్‌ఐగా పని చేస్తున్న సమయంలో నక్సలైట్ల దాడిలో చనిపోయాడాని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ ఇన్ చార్జ్ సాధినేని శ్రీనివాస్‌రావు, నియోజకవర్గ ప్రభారి భోగిరెడ్డి లచ్చిరెడ్డి, మండల అధ్య క్షుడు జానకిరాంరెడ్డి, నాయకులు సైదారావు, అభి, దేశ్యానాయక్, భీష్మానాయక్, కృష్ణం రాజు, నరసింహారెడ్డి, పాల్గొన్నారు.

అన్ని వర్గాల అభివృద్ధే సీఎం కేసీఆర్ లక్ష్యం

- మిర్యాలగూడ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ : రాష్ట్రంలోని అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకల్లో భాగంగా శుక్రవారం తెలంగాణ సంక్షేమ సంబరాలు ఆర్డీఓ చెన్నయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై బీసీల్లో కులవృ త్తిదారులకు సీఎం కేసీఆర్ ప్రకటించిన రూ.లక్ష ఆర్థిక సాయాన్ని మిర్యాలగూడలో ఆరు కుటుం బాలకు అందజేశారు. అలాగే రెండో విడత గొర్రెల పంపిణీ పథకంలో భాగంగా 24 కుటుంబాలకు మంజూరైన గొర్రెల యూనిట్లను అందజేశారు. సొంతింటి స్థలం ఉన్నవారికి ఇల్లు కట్టుకునేందుకు ప్రభుత్వం ప్రవేశ పెట్టిన గృహలక్ష్మి పథకం కింద ఆర్థిక సాయాన్ని 15 కుటుంబాలకు అందజేశారు. అలాగే కులాంతర వివాహం చేసుకున్న 15 జం టలకు రూ.2.50లక్షల చొప్పున చెక్కులను అందజే శారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం కింద నియోజకవర్గ వ్యాప్తంగా 218 మందికి మంజూరైన రూ.2,18,25,288 విలువగల చెక్కులను లబ్ధిదారు లకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లా డుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో 1.47ల క్షల మందికి వివిధ పథకాల్లో లబ్ధి పొందారని తెలిపారు. 75ఏళ్ల కాంగ్రెస్ పాలనతో ఇలాంటి మం చి పథకాలు ఏ ఒక్కటి కూడా అమలు చేయలేద న్నారు. తెలంగాణ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్న సీఎం కేసీఆర్‌కు ప్రజలు మరోసారి అవకాశం ఇచ్చి ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, రైతుబం ధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి,


లబ్ధిదారులకు గొర్రెల యూనిట్లను అందజేస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు

జిల్లా కోఆప్షన్ సభ్యుడు మోసిన్‌అలీ, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, ఎంపీపీ బాలునాయక్, మున్సిపల్ కమిషనర్ రవీందర్‌సాగ ర్, ఆర్డీఓ కార్యాలయ డీఏఓ రాధా, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిట్టిబాబునాయక్, మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్ర విష్ణు, జెడ్పీటీసీ లలితహాతీరాం నాయక్, ఎంపీడీఓలు గార్లపాటి జ్యోతిలక్ష్మీ, జానయ్య, అజ్మీరాదేవిక, తహసీల్దార్లు అనిల్‌కుమా ర్, గణేష్, రైతుసంఘం జిల్లా నాయకులు నామిరెడ్డి యాదగిరిరెడ్డి, నూకల హనుమంతరెడ్డి, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు ఏడుకొండలు, బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, సైదు లుయాదవ్, వైస్ ఎంపీపీ గోవర్ధని, నాయకులు నాగార్జునచారి, ఎండీ.యూసుఫ్, దోసపాటి శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, కుందూరు వీరకోటిరెడ్డి, బాసాని గిరి, బాబయ్య, శ్రీనివాస్‌యాదవ్, సాధినేని శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల్లోనే పిల్లలను చేర్పించాలి

అపార అనుభవం, నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయు లతో నాణ్యమైన విద్యాబోధన అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలల్లోనే తల్లిదండ్రులు తమ పిల్లలను చేర్పిం


బడిబాట కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు

చాలని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు కోరారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో బకల్‌వాడ జెడ్పీహెచ్‌ఎస్ విద్యా ప్రగతికి సంబం ధించిన కరపత్రాలను ఆయన ఆవిష్కరించి మాట్లా డారు. 'మన ఊరు – మన బడి' పథకం కింద నియోజకవర్గ వ్యాప్తంగా 70 పాఠశాలల్లో ఆధునీకర ణ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. పఠన నైపుణ్యాలు పెంపొందించేందుకు గాను ఈ విద్యా సంవత్సరంలో 152 లైబ్రరీ కార్నర్లను ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఇటీవల విడుదలైన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించడంపై బకల్‌వాడ పాఠశాల ఉపాధ్యాయు లను ఆయన అభినందించారు. అదేవిధంగా ఆర్డీఓ చెన్నయ్య మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యాలకు అనుగు ణంగా తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు అవగాహన కల్పించి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎం ఈఓ బాలాజీనాయక్, ప్రధానోపాధ్యాయులు బం డా వెంకట్‌రెడ్డి, చిన్న నారాయణరెడ్డి, కస్తూరి ప్రభాకర్, శ్రీనివాస్‌రెడ్డి, కర్నాటి శ్రీనివాస్‌రావు, భగవాన్‌నాయక్, రహీం, సైదులు పాల్గొన్నారు.

గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి కృషి

- దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ : గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని దేవర కొండ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం దేవరకొండలోని సాయిరమ్య ఫంక్షన్ హాల్‌లో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్వ హించిన సంక్షేమ సంబరాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంక్షేమ సంబరాల్లో భాగంగా 522మంది లబ్ధిదారులకు రూ.5.22కోట్ల షాదీము బారక్, కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం 2వ విడత గొర్రెల పంపిణీ కార్యక్రమా న్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఎన్నో సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ గోపిరాం, ఎంపీపీలు మాధవరం సునీతా జనార్ధన్


మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

రావు, వంగాల ప్రతాప్‌రెడ్డి, పద్మహన్మానాయక్, జెడ్పీటీసీలు కంకణాల ప్రవీణవెంకట్‌రెడ్డి, కేతావత్ బాలునాయక్, అరుణసురేష్‌గౌడ్, వల్లపురెడ్డి, నాయకులు ఉజ్జిని విద్యాసాగర్‌రావు, రాజినేని వెం కటేశ్వర్‌రావు, బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, చింతపల్లి సుభాష్‌గౌడ్, అర్వపల్లి నర్సింహా, ముత్యాల సర్వయ్య, రాజవర్ధన్‌రెడ్డి, ఆయా మండలాల బీఆర్ ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణికులకు, సంస్థకు వారధిగా పనిచేయాలి


విలేజ్ బస్సు ఆఫీసర్లకు విధులను అప్పగిస్తున్న డీఎం పాల్, ఎంవీఐ జిలానీ

మిర్యాలగూడ టౌన్ : ఆర్టీసీ నియమించిన విలేజ్ బస్సు ఆఫీసర్లు సంస్థకు ప్రయాణికులకు మధ్య వారధిగా పనిచేయాలని మోటార్ వెహికల్ ఇన్‌స్పె క్టర్ షేక్ జిలానీ అన్నారు. శుక్రవారం స్థానిక ఆర్టీసీ డిపోలో వీబీఓలు నియామకం అయిన కండక్టర్లు, డ్రైవర్లుకు బ్యాగులు, కరదిపిక పుస్తకాలు, బ్యాగు లను ఎంవీఐ జిలానీ అందజేసి మాట్లాడారు. విధి నిర్వహణలో ఎవరూ మద్యం సేవించకూడద న్నారు. ప్రయాణికులు, ఆర్టీసీ ఉద్యోగులు సమన్వ యంతోనే సంస్థ ఆదాయం పెరుగుతుందన్నారు. ఆర్టీసీ డీఎం పాల్ మాట్లాడుతూ ప్రజా రవాణా అవసరాలను తీర్చడం, ప్రయాణికుల ఆదరణను పెంచుకోవడం, సంస్థ మార్కెటింగ్ పథకాలను ప్రయాణికులకు పూర్తి స్థాయిలో వివరించాల న్నారు. ఆక్యూపెషన్ శాతాన్ని పెంచడమే ఆర్టీసీ ప్రధాన లక్ష్యమన్నారు. మిర్యాలగూడ డిపో పరిధిలో 16రూట్లకు 16 మంది విలేజ్ బస్సు ఆఫీస ర్లను నియమించినట్లు తెలిపారు. ఆర్టీసీ ఎండీ సజ్జనార్ బాధ్యతలను స్వీకరించినప్పటి నుంచి వినూత్న కార్యక్రమాల ద్వారా ఆర్టీసీ ఆదాయాన్ని పెంచేందుకు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎఫ్ యాదగిరి, జనార్ధన్‌లతో పాటు పలువురు ఆర్టీసీ, ఎంవీఐ కార్యాలయ సిబ్బంది తదితరులున్నారు.

ప్రతి వ్యక్తి సేవాగుణం కలిగి ఉండాలి

త్రిపురారం : ప్రతి వ్యక్తి సేవాగుణం కలిగి ఉండా లని కొంపెల్లి గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు, బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండురం గారెడ్డి అన్నారు. త్రిపురారం మండలంలోని సత్యా నారాయణ పురం గ్రామానికి చెందిన ఎర్రజర్ల సతీశ్, సౌభాగ్యమ్మ, పల్లె శంకర్‌లకు రూ. 5వేల చొప్పున అందజేశారు. అలాగే త్రిపురారం గ్రామా నికి చెందిన అల్లంపల్లి హరీశ్‌కు రూ.5వేలు, పల్ల లక్ష్మీ, బైరం రవి కుమార్‌లకు రూ.10వేల చొ ప్పున, నీలాయిగూడెం గ్రామానికి చెందిన మామిడి సీతమ్మకు రూ.5వేలు, లిఖితకు రూ.10వేలు డొంక తండాకు చెందిన రమావత్ లక్ష్మీ, ధనావత్ నాగేంద్ర బాబులకు రూ.5వేల చొప్పున అందజేశారు. పలు గు తండా, మర్రిగూడెం గ్రామంలో పలువురి కుటు ంబాకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.


త్రిపురారం : అనాథ బాలిక చదువుకు ఆర్థిక సాయం అందజేస్తున్న పాండు రంగారెడ్డి

కష్టాల్లో ఉన్నవారికి చేయూతనిస్తున్న బుసిరెడ్డి ఫౌం డేషన్‌ను పలువురు అభినందించారు. ఈ కార్యక్ర మంలో భరత్ రెడ్డి, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు అనంతరెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి, కృష్ణ, కోటి రెడ్డి, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు జైవీర్‌రెడ్డి పరామర్శ

గుర్రంపోడు : మండలంలోని ఆమలూరు, తేనప ల్లి, పోచంపల్లి గ్రామాల్లో ఇంటి పై కప్పు దెబ్బతిన్న బాధిత కుటుంబాలను కాంగ్రెస్ యువ జన నాయకుడు కుందూరు జైవీర్‌రెడ్డి శుక్రవారం పరామర్శించారు. బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేశారు. బాధిత కుటుంబాలను ప్రభు త్వం ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షుడు సర్వయ్య, నాయకులు అశోక్‌రెడ్డి, లింగయ్య, జగదీశ్‌రెడ్డి పాల్గొన్నారు.

12న సర్వసభ్య సమావేశం

నిడమనూరు : నిడమనూరు మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం ఈ నెల 12న నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ ప్రమోద్‌కుమార్ శుక్రవారం తెలిపారు. ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం ఉదయం 11 గంటలకు ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించే ఈ సమావేశానికి సంబంధిత అధికారులు, ఎంపీటీ సీలు, సర్పంచ్‌లు హాజరుకావాలని ఆయన కోరారు.

రాజీ మార్గమే రాజమార్గం

మిర్యాలగూడ టౌన్ : రాజీ మార్గమే రాజమార్గం అని మిర్యాలగూడ సీనియర్ సివిల్ జడ్జి డి.సుజయ్ అన్నారు. శుక్రవారం స్థానిక సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 10న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ లోక్ అదాలత్‌లో రాజీపడే క్రిమినల్, సివిల్, భూ తగాదాలు, మోటార్ వెహికిల్ యాక్సిడెంట్, వివాహ, కుటుంబ తగాదాలు, బ్యాంకు, చెక్ బౌన్స్, ఎలక్ట్రిసిటీ, ఎలక్ట్రిసిటి, చిట్‌ఫండ్స్, ఇన్సూ రెన్స్ వంటి కేసులను ఇరుపక్షాల అంగీకారం మేరకు పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నట్లు వివ రించారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావే


మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి సుజయ్

శంలో మిర్యాలగూడ బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కె శ్రీనివాస్‌రెడ్డి, వాకిటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కొంక వెంకన్న, న్యాయవాదులు ఎం వీ పవన్‌కుమార్, బహునూతల వేణుగోపాల్‌రావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం


ఆర్థిక సాయం అందజేస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కరుణాకర్‌రావు

గుర్రంపోడు : మండలంలో ముల్కలపల్లి గ్రామం లో గాలి వాన బాధితులకు శుక్రవారం బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు వెల్లపూరి కరుణాకర్‌రావు ఆర్థిక సాయం అందజేశారు. ఇంటి రేకులు లేచిపోయిన పూల నగేష్ కుటుంబానికి రూ.10,000లు, పోలోజు పాండు రంగాచారి, తోటకూరి దుర్గయ్య కుటుం బాలకు రూ.4000ల చొప్పున ఆర్థిక సాయం అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి జగదీశ్‌రెడ్డితో మాట్లాడి ఇళ్ల మంజూరుకు కృ షి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మండలి దీప రాములు, గుర్రం పోడు సర్పంచ్ షేక్ మస్రత్ సయ్యద్‌మియా, ఉప సర్పంచ్ పగిళ్ల లాలయ్య, ఉట్లపల్లి సర్పంచ్ షేక్ షాహీన్ మదార్‌షా, ఐతరాజు సైదులు, వెల్లపూరి రాంబాబు, శేఖర్‌రావు, ఎండీ సర్వర్, రాములు, పాపిరెడ్డి, మల్లేషం, రాములు పాల్గొన్నారు.

డిండి : మండల కేంద్రానికి చెందిన గుడి మల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. శుక్ర వారం డిండి ముదిరాజ్ మహిళ సంఘం ఆధ్వర్యం లో మృతురాలి కుటుంబ సభ్యులకు రూ.7500 ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గుడి జంగమ్మ, కొలువుల తిర్పతమ్మ, గాజుల బాలిం గమ్మ, కటికర్ల వెంకమ్మ తదితరులున్నారు.

మృతుడి కుటుంబ సభ్యులను ఆదుకోవాలని ధర్నా

డిండి : మండల పరిధిలోని దాసరినెమలిపూర్‌తం డాకు చెందిన వడ్త్య పాండు ఆ గ్రామంలో నిర్వ హించిన చెరువుల పండుగ కార్యక్రమంలో పాల్గొని తిరిగి వెళ్తున్న క్రమంలో గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. శుక్రవారం ఆ మృతుడి కుటుంబ సభ్యులను అన్ని విధాలుగా రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ దేవ రకొండ ప్రభుత్వాస్పతి ఎదుట రోడ్డుపై వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు, మృతుడి బంధు వులు బైఠాయించి ధర్నా చేపట్టారు. దీంతో కొద్దిసేపు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. సమా చారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతుడి కుటుంబ సభ్యులకు సర్ది చెప్పడంతో వారు ధర్నా విరమించారు. ధర్నా చేపట్టిన వారిలో లక్పతినాయక్, అంజయ్యనాయక్, చందునాయక్ తదితరలున్నారు.

మృతుడి కుటుంబానికి రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా

డిండి మండలంలోని దాసరినెమలిపూర్ గ్రామ పం చాయతీ పరిధిలోని ఎర్రకుంట వద్ద గురువారం నిర్వహించిన చెరువుల పండుగా కార్యక్రమంలో పాల్గొని తిరుగు ప్రయాణంలో జరిగిన రోడ్డు ప్రమా


ధర్నా చేస్తున్న వివిధ పార్టీల నాయకులు, మృతుడి బంధువులు

దంలో మృతిచెందిన వడ్త్య పాండు కుటుంబానికి ప్రభుత్వం రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియాను శుక్రవారం ప్రకటించింది. బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ పాండు మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. దేవ రకొండ ప్రభుత్వాస్పత్రిలో మృతుడి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. మృతుడి కుటుంబానికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం అండగా ఉం టుందన్నారు. ఆయన వెంట ఆ పార్టీ మండలాధ్య క్షుడు వెంకటేశ్వరరావు, ఎంఏ.ఖలీం, పలువురు నాయకులు ఉన్నారు.

ఏం సాధించారని దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నారు

హాలియా : తొమ్మిదేళ్ల తెలంగాణ ప్రస్థానంలో ఏం సాధించారని దశాబ్ది సంబురాలు నిర్వహి స్తున్నారోనని బహుజన సమాజ్ పార్టీ(బీఎస్పీ) నాగార్జున సాగర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆదిమల్ల వెంకటేష్ ప్రశ్నించారు. శుక్రవారం స్థానిక విశ్రాంతి వసతి గృహంలో ఏర్పాటు చేసిన ఆ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. బీఆర్‌ఎస్ పార్టీ నిర్వహిస్తు న్న ఉత్సవాలు సంక్షేమ సంబురాలు కావని, తెలం గాణ ప్రజల ఘోస సంబురాలని విమర్శించారు. తొమ్మిదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు కేటాయించిన బడ్జెట్ ఎంతో బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యేలకి వివరించే దమ్ము ఉం దా అని ప్రశ్నించారు. గురుకుల పాఠశాలల భవనా లకి కేటాయించిన బడ్జెట్ మీ అనుకూలవర్గాల వారికి టెండర్లు రాలేదని రద్దు చేసింది కేసీఆర్ కాదా అని విమర్శించారు. బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడు సత్యనారాయణ రాజు అధ్యక్షతన నిర్వ హించిన సమావేశంలో ప్రసాద్, వెంకటేశ్వర్లు, ముత్యాలు, నాగరాజు, సుధాకర్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌కు రాజకీయ సమాధి తప్పదు

మిర్యాలగూడ టౌన్ : బీసీలకు 'బీసీ బంధు' ఇవ్వ కుంటే బీఆర్‌ఎస్‌కు రాజకీయ సమాధి తప్పదని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లిం గంగౌడ్ అన్నారు. మిర్యాలగూడ పట్టణ కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం హడావుడిగా బీసీలకు రూ.లక్ష ఆర్థిక సాయం అం టూ మోసం చేస్తుందన్నారు. తెలంగాణలో బీసీలను బిచ్చగాళ్లుగా చూడటమే సీఎం కేసీఆర్ ప్రధాన లక్ష్యమన్నారు. ఈ సమావేశంలో ఆ సం ఘం నాయకులు వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ యాదవ్, జయరాజు, మురళియాదవ్ తదితరులున్నారు.

బీసీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా సైదులు గౌడ్

మిర్యాలగూడ టౌన్ : తెలంగాణ తెలుగుదేశం పార్టీ(టీటీడీపీ) బీసీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా మిర్యాలగూడ పట్టణానికి చెందిన పోగుల సైదులు గౌడ్‌ను నియమిస్తూ శుక్రవారం ఉత్తర్వులను జారీ చేశారు. ఈ సందర్భంగా పోగుల సైదులు మాట్లాడుతూ తన నియామకానికి కృషి చేసిన టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్ర బాబునాయుడు, నారా లోకేష్, రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, రాష్ట్ర బీసీ సెల్ అధ్య క్షుడు శ్రీపతి సతీష్‌కుమార్, కేంద్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు, రాష్ట్ర అధికార ప్రతినిధి దర్గాప్రసాద్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

రాములు మృతి కాంగ్రెస్‌కు తీరని లోటు

పెద్దవూర : యువజన కాంగ్రెస్ నాయకుడు మెండె రాములు మృతి ఆ పార్టీకి తీరని లోటని మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి అన్నారు. పెద్ద వూర మండల కేంద్రంలో శుక్రవారం రాములు మృ తదేహంపై జానారెడ్డి పూలమాల వేసి నివాళుల ర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి సానుభూతి తెలిపారు. ఆయన వెంట మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లిం గారెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కుందూరు జైవీర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపల్లి చంద్ర శేఖర్‌రెడ్డి, కర్నాటి నర్సింహారెడ్డి, మండల అధ్య క్షుడు పబ్బు యాదగిరిగౌడ్, నాయకులు కిలారి మురళీయాదవ్, పగడాల నాగరాజు, సతీష్‌గౌడ్,


రాములు మృతదేహంపై పూలమాల వేస్తున్న జానారెడ్డి

కాటేపల్లి వెంకటయ్య, ఊరె వెంకన్న, ఐ.వెంకట య్య, కోట అంజి, మల్లికార్జున్, రంజాన్, రమేష్, శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రావుల ఆకుమంచమ్మకు నివాళి

హాలియా : అనుముల మండలంలోని చల్మారెడ్డిగూ డెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రావుల శ్రీనివాస్ తల్లి రావుల ఆకుమంచమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. శుక్రవారం చల్మారె డ్డిగూడెంలో నిర్వహించిన రావుల ఆకుమంచమ్మ దశ దినకర్మకు ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్యే నోముల భగత్, మాజీ మంత్రి జానారెడ్డిలు వేర్వేరుగా హాజరై ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్ర మంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువనాయకులు కుందూరు జైవీర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గురు వయ్య యాదవ్, శ్రీనివాస్ యాదవ్, కోటేష్ యాదవ్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి


నివాళులర్పిస్తున్న ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్

నారాయణగౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రశే ఖర్‌రెడ్డి, గౌనీ రాజారమేష్ యాదవ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చంద్రారెడ్డి, అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు ఉన్నారు.

వైభవంగా లక్ష్మీతిరుపతమ్మ అమ్మవారి కల్యాణం


కల్యాణం సందర్భంగా బోనాలు తీసుకెళ్తున్న మహిళలు

వేములపల్లి : మండలంలోని రావులపెంట గ్రామం లోని శ్రీలక్ష్మీ తిరుపతమ్మగోపయ్య స్వామి కల్యాణాన్ని శుక్రవారం భక్తులు వైభవంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా కోలాటాలు, డప్పు వాయిద్యాలతో మహిళలు బోనాలను తీసుకెళ్లి అమ్మవారి సమర్పించారు. వేద పండితుల సమక్షం లో మంగళ వాయిద్యాల నడుమ అమ్మవారి కల్యా ణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కల్యాణోత్స వానికి అధిక సంఖ్యలో భక్తులు హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్న దానంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు జిన్నా నాగిరెడ్డి, అవిరెండ్ల వేణు, స్థానిక సర్పంచ్ దొంతి రెడ్డి వెంకట్‌రెడ్డి, ఎంపీటీసీ నంద్యాల శ్రీరామ్, నాయకులు శీలం శ్రీనివాస్, పిండి సతీష్‌రెడ్డి, జగన్, రాము తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ దళిత విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధిగా కాశయ్య

మిర్యాలగూడ టౌన్ : టీడీపీ దళిత విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధిగా మిర్యాలగూడ మండలం గుడూరు గ్రామానికి చెందిన నూకపంగు కాశ య్యను నియమిస్తూ ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్, దళిత విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పోలంపల్లి అశోక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాఘు వుల ఉత్తర్వులను శుక్రవారం జారీ చేశారు. తన నియామకానికి సహకరించిన ఆ పార్టీ జాతీయ క్రమశిక్షణ కమిటీ సభ్యులు బంటు వెంకటేశ్వర్లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలి

హాలియా : రెండున్నరేళ్ల నుంచి ఐదేళ్ల లోపు చిన్నా రులందరినీ అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని కౌన్సిలర్ గౌనీ సుధారాణి, సూపర్‌వైజర్ రమాదేవీ కోరారు. అంగన్‌వాడీ బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం హాలియా–1, అనుముల తం డా, పేరూర్, అలీనగర్, హాలియా–6 అంగన్‌వాడీ కేంద్రాల్లో ర్యాలీ నిర్వహించారు. ఆరో వార్డులో నిర్వహించిన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లా డారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వెంకట రమ ణారెడ్డి, టీచర్స్ రామ్మూర్తి, గంగనాచారి, దుర్గయ్య, సుందరయ్య, గోవింద్, అంగన్‌వాడీ టీచర్లు వజ్రమ్మ, కల్పన, నర్మద, విజయ ఆయా శంక రమ్మ, మహిళలు పాల్గొన్నారు.

గుర్రంపోడు : తల్లిదండ్రులు తమ పిల్లలు అన్ని సౌక ర్యాలు ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని పిట్టలగూడెం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు భాగం హిమజ అన్నారు. శుక్రవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా ఇంటింటి కరపత్రాలను పంపిణీ చేసి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విజయపాల్, నర్సింహ్మ,


హాలియాలో ర్యాలీ నిర్వహిస్తున్న టీచర్స్

రేఖ, తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : నాట్కో ట్రస్టు ఆధ్వ ర్యంలో శుక్రవారం మండలంలోని జాల్‌తండాలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా గ్రామంలోని ఇంటి ఇంటికి తిరుగుతూ ప్రభుత్వ పాఠశాలల ఆవశ్యకతను వివరించారు. నాట్కో ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత ట్యూషన్, ప్రభు త్వం రుచికరమైన మధ్యాహ్న భోజనం, రెండు జతల దుస్తులు అందజేస్తుందని ప్రతినిధి జీఎల్ ఎన్ రావు పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం

పెద్దఅడిశర్లపల్లి : మండలంలోని ఘనపురం గ్రామంలో జ్యోతిరావు పూలే, డాక్టర్ బీఆర్ అంబే డ్కర్‌ల విగ్రహావిష్కరణను సందర్భంగా తెలం గాణ, ఆంధ్రప్రదేశ్ పురుషుల కబడ్డీ పోటీలు శుక్ర వారం ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను ఎం పీపీ వంగాల ప్రతాపరెడ్డి ప్రారంభించి మాట్లా డారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వల్లపు రెడ్డి, స్థానిక సర్పంచ్ తోటకూరి పావనిపరమేష్, మాధవరావు, సంధ్యజానయ్య, అంజిబాబు, రవి, సాయి పాల్గొన్నారు.


కబడ్డీ పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ